మంథనిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట మధూకర్

అబద్ధాల గ్యారెంటీలతో ఆగం కావద్దు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు
- నమ్మి నట్టేట మునిగిన కర్ణాటక ప్రజలు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- ప్రజలు కారు గుర్తుకు ఓటేయాలి
- పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్
- మంథని, రామగిరిలో ముఖ్య కార్యకర్తల సమావేశాలు

మంథని సమావేశంలో నినదిస్తున్న కార్యకర్తలు, నాయకులు

మంథని/రామగిరి అక్టోబర్ 27: 'కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మద్దు..ఆ పార్టీ నాయకులు చెప్పే మాయమాటలు విని మోసపోవద్దు' అని పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. హస్తం పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని, ఇందుకు ఇటీవల కర్ణాటకే ఉదాహరణ అని చెప్పారు. ఆ పార్టీని నమ్మి ఆ రాష్ట్ర ప్రజలు విలవిలలాడుతున్నారని గుర్తుచేశారు. అక్కడి పరిస్థితులు రావద్దంటే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మంథని పోచమ్మవాడలోని ఓ ఫంక్షన్‌హాల్, రామగిరి మండలం సాయిరాం గార్డెన్స్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. కర్ణాటకలో ఓటేసిన పాపానికి ఆ రాష్ట్ర ప్రజలు నరకం చూస్తున్నారన్నారు. ట్యాంకర్ల ద్వారా సాగునీరందించాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. తెలంగాణలో సైతం ఆ పార్టీ దుర్మార్గాలకు పాల్పడుతున్నదని విరుచుకుపడ్డారు. మంథని కాంగ్రెస్ అభ్యర్థి నోట్ల కట్టలు, మద్యం బాటిళ్లను నమ్ముకొని ఎన్నికల బరిలో నిలిచాడని ఆరోపించారు. రైతుబంధు పథకాన్ని నిలిపివేయించి రైతుల నోట్లో మట్టికొట్టే యత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ముమ్ముందు పింఛన్లు, 24 గంటల కరెంట్‌ను సైతం ఆపాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా ఆశ్చర్యపోనక్కరలేదన్నారు. ప్రజలు ఆలోచించాలని అన్నివర్గాలకు మేలు చేస్తున్న తెలంగాణ సర్కారు కావాలా? అందరినీ మోసం చేస్తున్నా కాంగ్రెస్ కావాలా? తేల్చుకోవాలన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఫ్రీ కరెంట్, షాదీముబారక్, కల్యాణలక్ష్మి, పింఛన్ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి మంథని నుంచి తనను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. గెలిచిన వెంటనే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పాటు తన ఎన్నికల ప్రణాళికను సైతం అమలు చేస్తానని హామీ ఇచ్చారు. తాను గతంలో పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. కరోనా కాలంలో నిరుపేదలకు అండగా ఉన్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కటి ఆనంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్, వీకే. రవి, యాకుబ్, శ్రీపతి బాణయ్య, రామగిరిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శెంకేసి రవీందర్, జడ్పీటీసీ శారద, కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మన్ దాసరి రాయలింగు, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, ఆర్జీ – 3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, జీఎం కమిటీ సభ్యులు పర్స బక్కయ్య, సర్పంచ్‌లు పల్లె ప్రతిమ, గాజుల ప్రశాంతి, బడికెల విజ య, పాశం ఓదేలు, కొండవేన ఓదేలు, కాశిపేట నాగరాజు, మైదం కుమార్, దాసరి శంకరయ్య, ఎంపీటీసీ మెడగోని ఉమ, నాయకులు మ్యాదరవేన కుమార్ యాదవ్, కన్నూరి శ్రీశైలం, మద్దెల ఓదేలు, బుర్ర శంకర్‌గౌడ్, గాజుల ప్రసాద్, అల్లం తిరుపతి, బూర్గు రాజు గౌడ్, పుల్లెల కిరణ్, ఎల్లె రాంమూర్తి, మైదం జయన్న పాల్గొన్నారు. కాగా మంథని మండలం మైదుపల్లికి చెందిన మాజీ సర్పంచ్ వెల్పుల పోచం బీఆర్ఎస్‌లో చేరారు.

ప్రజాసేవకుడిని గెలిపించాలి..

మంథని ప్రాంతం కాంగ్రెస్ పాలనలో అధోగతి పాలైంది. అభివృద్ధికి దూరమైంది. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. ఇక్కడి ప్రజల సమస్యలు పరిష్కరించారు. కరోనా కాలంలో నిరుపేదలను ఆదుకున్నరు. పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం సైతం అనేక సంక్షేమ పథకాలను ఇచ్చింది. ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి. నికార్సైన ప్రజా సేవకుడిని గెలిపించాలి.

- ఈద శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి

కర్ణాటక రైతుల వీడియో ప్రదర్శన

మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ మంథనిలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కర్ణాటక రైతులు పడుతున్న కష్టాల వీడియోను చూపించారు. అక్కడి అన్నదాతలు కరెంట్, సాగునీటి కోసం అల్లాడుతున్న తీరును కూలంకషంగా వివరించారు. హస్తంపార్టీని నమ్మితే ఎదురయ్యే అనర్థాలను కండ్లకుగట్టారు. కాగా, బీఆర్ఎస్ కార్యకర్తలు ఈ వీడియోను ఆసక్తిగా తిలకించారు.

దుర్మార్గుల మాటలు నమ్మద్దు

- కాంగ్రెస్ పాలనలో కార్మికుల బతుకులు ఆగం
- సీఎం కేసీఆర్‌తోనే వెలుగులు
- రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ ఫైర్
- ఆర్జీ-1 జీడీకే-2ఏ గని, రామగుండంలో ప్రజాఅంకిత యాత్ర
- హాజరైన పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, అక్టోబర్ 27: 'అరవై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ సింగరేణి కార్మికులను ఆగం చేసింది. వారసత్వ ఉద్యోగాలను ఎగ్గొట్టింది.. ఇప్పుడు ఓట్ల కోసం ప్రజలు ఆ పార్టీ నాయకుల దుర్మార్గుల మాటలు నమ్మద్దు.' అంటూ రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ ఫైర్ అయ్యారు. కానీ స్వయంపాలనలో సీఎం కేసీఆర్ అనేక పథకాలు అందిస్తూ, వేతనాలు, లాభాల వాటా పెంచి వెలుగులు నింపారని పేర్కొన్నారు. శుక్రవారం ఆర్జీ–1 జీడీకే–2ఏ గని, రామగుండం కార్పొరేషన్ 11, 12, 10, 28, 40,30, 41 డివిజన్లలో ప్రజా అంకితయాత్ర చేపట్టారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. 11వ డివిజన్‌లో కాంగ్రెస్‌కు చెందిన 20 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు. 20 వేల మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగావకాశాలు దక్కాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సర్కారుతోనే సింగరేణి మనుగడ సాధ్యమన్నారు. సకల జనుల సమ్మెలో కార్మికుల వేతనాల్లో కోత విధించవద్దని తాను అసెంబ్లీలో సీఎం దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించి కరోనా కాలపు వేతనంతో పాటు తెలంగాణ ఇంక్రిమెంట్‌ను కూడా మంజూరు చేశారన్నారు. ప్రజలు ఆలోచించాలని చేసిన పనులను చూసి బీఆర్ఎస్ అభ్యర్థిని ఆదరించాలని కోరారు. డబ్బు సంచులతో వచ్చే వారిని నిలదీయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రాంమ్మూర్తి, జాహిద్ పాషా, శేషగిరి, కార్పొరేటర్లు ఇంజపురి పులెందర్, బుచ్చిరెడ్డి, బొడ్డు రజిత, నాయకులు మండ రమేశ్, మల్లయ్య, పొలాడి శ్రీనివాస రావు, వడ్డెపల్లి శంకర్, వెంకటేష్, మారుతి, చెల్కలపల్లి శ్రీనివాస్, తోకల రమేశ్, దాసరి శ్రీనివాస్, బిక్కినేని నర్సింగరావు, నాయకులు కౌశిక హరి, వడ్డెపల్లి శంకర్, తోడేటి శంకర్, డా.శ్రీహరి, జడ్సన్, దాసరి ఎల్లయ్య, సునీల్, స్వరూప, రాజేశం, ఈర్ల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అంకితయాత్రలో నినాదాలు చేస్తున్న ప్రజలు

చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖనిలో ఎమ్మెల్యే కోరుకంటి చేపట్టిన ప్రజా అంకితయాత్ర సాయంత్రం ప్రధాన చౌరస్తాకు చేరుకున్నది. ఈ సందర్భంగా ప్రచార రథం పలువురిని ఆకట్టుకున్నది. ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ హాజరై మాట్లాడారు. రామగుండం అభివృద్ధి చెందాలంటే నిబద్ధత కలిగిన కోరుకంటి చందర్‌కు ఓటేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలకు దరిదాపుల్లోకి కూడా రానీయకూడదని, అబద్ధపు ప్రచారాలతో వచ్చే ఆ పార్టీల నాయకులు ఇన్నాళ్లు ఓట్లు వేస్తే ఏం చేశారని నిలదీయాలన్నారు. రామగుండంకు రాదనుకున్న మెడికల్ కాలేజీని సీఎం కేసీఆర్‌ను ఒప్పించి తేవడంతో పాటు రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి రూ.300 కోట్ల నిధులు తీసుకవచ్చిన చందర్‌ను మరోసారి గెలిపించుకుంటే రామగుండం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాగా, ఈ యాత్రకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో చౌరస్తా ప్రాంతం గులాబీమయమైంది. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పాటలు ఆలోచింపజేశాయి.

కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- ఓట్ల కోసం ఊళ్లకు వచ్చే కాంగ్రెసోళ్లను నిలదీయండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నేతల చేరిక

పార్టీలో చేరిన ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లికి చెందిన నాయకులతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్ 27: సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అభివర్ణించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని చెప్పారు. ఓట్ల కోసం ఊళ్లకు వచ్చి మాయమాటలు చెప్పే కాంగ్రెస్ నేతలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లిలోని కాంగ్రెస్‌కు చెందిన బొజ్జ శ్రీనివాస్, బొజ్జ అనిల్, చొప్పరి జగన్, గొర్రె రాజేందర్, బొజ్జ మునీందర్, దాడి లింగయ్య, మెండే శ్రీనివాస్, మెండే రవి, కందునూరి రాజేశం ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లికి చెందిన బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు మడ్లపల్లి నారాయణ, కాంగ్రెస్ వార్డు మెంబర్ దొనపాటి రాజిరెడ్డి, ఎడ్ల నారాయణ, నలిగేటి అనిల్, గోగు రాకేశ్, బొమ్మ కనుకయ్య, గోపు లక్ష్మిరెడ్డి, పాలేటి సంపత్, తీట్ల వెంకటయ్య, ఆసంపెల్లి బబ్లు, గుడికందుల అరవింద్, చింతి రెడ్డి రాజిరెడ్డి, మద్దెల రాజమల్లు, పెద్దపల్లిలోని బందంపల్లికి చెందిన మాదాసి రాజేంద్ర ప్రసాద్ బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే దాసరి పెద్దపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల డిపాజిట్ గల్లంతు కావడం ఖాయమని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు కాదు.. 60 గ్యారెంటీలు ఇచ్చిన ప్రజలు నమ్మరని, ఆ పార్టీ ఎనాడో ప్రజావిశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ నాయకులు మాటలు నీటి మూటలని, వాళ్లు ఇచ్చే అమలు కాని వాగ్దానాలను నమ్మి ఆగం కావద్దని, ఏ పార్టీ అభివృద్ధి చేసిందో ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల స్వరూప తిరుపతి, ఉప సర్పంచ్ పద్మ కొమురయ్య, నాయకులు కందునూరి ఓదెలు, భగవాన్, మామిడి కొమురయ్య ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, సర్పంచ్ గోపు విజేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్, నాయకులు గుడికందుల శంకర్, దుర్గం కమల్, గుడికందుల నవీన్ కౌన్సిలర్ ఈరబోయిన శ్రీనివాస్, దామోదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గులాబీ గూటికి జైభీమ్ సభ్యులు

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్27: గంగారం గ్రామ పరిధిలోని ఊశన్నపల్లె చెందిన జైభీమ్ యూత్ సభ్యులు శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. జీడి నరేశ్, జీడి అనిల్, జీడి హరీశ్, జీడి మధు, జీడి ప్రశాంత్, బండారు ప్రశాంత్, బండారి శ్రీధర్, బండారి శ్రీనివాస్, బండారి రవి చందర్, శనిగరపు రాజ్‌కుమార్, బండారి శివ కుమార్, బండారి రంజిత్, జీడి అరవింద్, జీడి సాయికుమార్, బండారి రజినీకాంత్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.